నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 పేజీలు 8







సర్వ మానవాళికి దేవుని ప్రేమను పంచె సందేశమే

# గుడ్ ఫ్రైడే

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సర్వ మానవాళి పాప పరిహార్థ నిమిత్తం తనకు తనుగా ప్రేమతో సిలువకు అప్పగింపబడి మరణించిన రోజు గుడ్ ఫ్రైడే శుభశుక్రవారం అని అంటారు. ప్రపంచ మానవాళి దేవుని మరచి ఈలోకంలో ఉచ్చలవిడిగా పాపము చెత్త అపవాది చేతిలో చిక్కి నరకమునకు అప్పగించిగా వారినీ పాపము నుండి విముక్తులను చేయుటకు మహిమను వదిలి మనుష్యకు మారునిగా భూమిపై జన్మిచి పాప పరిహార్ధ బలిగా సిలువలో ప్రాణం పెట్టి సర్వ మానవాళికి దేవుని ప్రేమను వెల్లడి పరిచిన రోజు గుడ్ ఫ్రైడే..


మిగతా 2లో

# రేషన్ బియ్యం దందా..అరికట్టేదుండా..?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు పస్తులు ఉండకూడదు..ప్రతి ఒక్కరికి భోజనం పెట్టాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వ సొమ్ము కోట్లు ఖర్చు పెట్టి రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నారు.ఈ రేషన్ బియ్యంలో విటమిన్లు ఉన్నాయని ,ఆరోగ్యానికి మంచివని ప్రజలకు తెలిసేలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారుల చేత అవగాహన కల్పిస్తున్నారు.రేషన్ బియ్యాన్ని మిల్లర్ల వద్ద నుండి అధిక ధరలకు ప్రభుత్వం కొని గతంలో రూ.1కు కిలో బియ్యాన్ని అందజేస్తుంది.అయితే కరోనా వచ్చినప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం రూ.1 కూడా తీసుకోకుండా ఉచితంగా అందజేస్తుంది.దీని వల్ల ప్రభుత్వ సొమ్ము ఎంతో ఖర్చవుతుంది.కానీ ప్రజలు రేషన్ బియ్యాన్ని తినకుండా అమ్ముకుంటున్నారు.అయితే ఈ రేషన్ బియ్యానికి పక్క రాష్ట్రాలలో మంచి డామాండ్ ఉంది.దీనిని ఆసరాగా చేసుకొని కొంత మంది అక్రమంగా ప్రజలకు డబ్బు ఆశను చూపించి వారి వద్ద నుండి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు ఎక్కువ ధరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఈ క్రమంలో నంద్యాల జిల్లా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులకు అడ్డాగా మారింది.రోజుకో అక్రమ బియ్యం వ్యాపారి పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నారు.నంద్యాల జిల్లాలో సాగుతున్న అక్రమ రేషన్ బియ్యం రావాణా పై సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం..

- అక్రమ రేషన్ బియ్యం రవాణాకు అడ్డుకట్టలేవీ..
- యధేచ్ఛగా అక్రమ రేషన్ బియ్యం దందా..
- పట్టణాలు వదిలి..పల్లెలను స్థావరాలుగా మార్చుకుంటున్నారు..
- రాత్రైందా..బయలుదేరుదాం..
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులు
- పట్టుకుంటారా..కేసుల పెడతారా.. మాకు అలవాటే..
- రేషన్ బియ్యం దందా నిత్య కృత్యం

2లో




# అంజన్న భూమి పై అప్పుల భారం..!!

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అధికారులు నోట్లకట్టలకు వల వేస్తే సరిపోలా అనుకుంటున్న ఆనలుగురు ఏకంగా దేవినిమాన్యానికి ఎసరు పేట్టారు.. అనుభవదారుల కింద ఆలయ భూమిని రెవిన్యూ నివేదికలు రూపొందించుకున్నారు. అంతటితో ఆగక 24 ఎకరాల అంజన్న భూమిని బ్యాంకులలో తనఖాపెట్టి దేవుని నెత్తిన శఠగోపం పెట్టినట్లు ఆ గ్రామంలో ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా తెలిసినా దేవాదాయశాఖ అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహ రించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇక కూటమి ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూ సర్వేలో అనుభవదారల కింద ఉన్న ఆ నలుగురి పేరున ఎల్‌పి నెంబర్లు కేటాయించడానికి రెవిన్యూ అధికారుల రంగం సిద్దం చేసుకుంటున్నారె

మిగతా 6లో

- తనఖా పెట్టిన నలుగురు అనుభవదారులు..?
- దేవాదాయ అధికారులకు పట్టని వైనం
- భూ సర్వేకి సహకారం ఎక్కడా..!
- ఎల్‌పి నెంబర్లు కేటాయింపుకు రెవెన్యూ అధికారులు సిద్ధం
- ఎండోమెంట్ యాక్టుకు తూట్లు..దేవుని మాన్యానికి శఠగోపం



నదికైరవాడి గ్రామంలో వెలసిన అంజినేయస్వామి



ఆంజనేయ స్వామి ఆలయానికి చెందిన భూమి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి

# ఘన స్వాగతం

- స్వాగతం పలికిన మాజీ రాజ్యసభా సభ్యుడు టిజి.వెంకటేష్, ఎంపిలు బైరెడ్డి శబరి,బస్తిపాటి నాగరాజు,జేసీ నవ్య.. ఎస్పీ విక్రాంత్ పాటిల్,ఎమ్మెల్యే గౌరు చరిత..

2లో



కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

శ్రీ రామాయణ మహాయజ్ఞం

# నేటితో సంపూర్ణం

- నేడు 1008 మంది భక్తులతో విష్ణుసహస్రమాన పారాయణం
- హాజరుకానున్న 7 మంది జీయర్ స్వాములు,వేద పండితులు
- సల్లాస్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి ఉత్సవాలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాధస్వామి వెలసిన గోదా గోకులంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీరామాయణ మహా యజ్ఞం నేటితో సంపూర్ణం అవుతోంది. శ్రీ విష్ణు సహస్ర నామాలకు 1200 పేజీలతో భాష్యం చెప్పిన మహనీయులు, పండితుడు డాక్టర్ నల్లాన్

మిగతా 2లో



మాట్లాడుతున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి

రెవెన్యూ అంశాల పై తహశీల్దార్లు

# ప్రత్యేక దృష్టి సారించండి




మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

- ప్రభుత్వ భూములకు సంబంధించి రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- రెవెన్యూ ,రీ సర్వే అంశాల పై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్‌షాప్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ అంశాలపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పధంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో రెవెన్యూ,రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ

మిగతా 7లో

## సర్వ మానవాళికి దేవుని ప్రేమను పంచె సందేశమే గుడ్ ఫ్రైడే

(మొదటి పేజి తరువాయి)

అని అందుకు క్షమాపణ నిమిత్తం దేవుని సనిధిలో పాప క్షమాప నిమిత్తం ప్రార్థిస్తారు. మనలను ఎంతగానో ప్రేమించిన మన కుటుంబ సభ్యులు తొడ పుట్టిన అన్న తమ్ముడు, జన్మనిచ్చిన తల్లి తండ్రి, అక్క చెల్లి, మనతో జీవితం పంచుకునే భార్య అయినా మనకోసం కన్నీళ్లు ఖర్చుతారు తప్ప ప్రాణం పెట్టారు. సర్వమానవాళిని పాపమునుండి విముక్తులను చేయుటకు తనకు తనుగా రక్తం చిందించి ప్రాణం పెట్టిన దేవుడు యేసుక్రీస్తు. రోమా 5:8 అయితే దేవుడు మానైయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు,ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.ఇలా దేవుడు ముందుగానే బైబిల్ పరిశుద్ధ గ్రంథంలో ప్రవక్తల ద్వారా లిఖింపజేశాడు. ఆవిధంగానే సర్వ మానవాళి పాప క్షమాపణ కోసం సిలువలో ప్రాణం పెట్టిన యేసయ్యను నమ్మి విశ్వసించినచో మోక్షం లభిస్తుందని అందుకే సర్వమానవాళికి క్రీస్తు ప్రేమను వెల్లడిపరిచే సందేశమే గుడ్ ఫ్రైడే ఇ దిన్నాని క్రైస్తవులు 40రోజులు ఉపవాసం తో భక్తి శ్రద్దలతో ఆచరిస్తారు.

## కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి ఘనస్వాగతం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు వి వ ా న శ్ర య ా నికి చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రికి ఎయిర్ పోర్టు వద్ద కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపి బైరెడ్డి శరబి,మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్‌లు పాల్గొని బొకేలను అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఓర్వకల్లు నుంచి కర్నూలు మౌర్య ఇన్ హోటల్‌కు చేరుకున్నారు. హోటల్ వద్ద కర్నూలు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య మాజీ ఎంపి టీజీ వెంకటేష్‌తో కలిసి పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు.

## శ్రీ రామాయణ మహాయజ్ఞం నేటితో సంపూర్ణం

(మొదటి పేజి తరువాయి)

చక్రవర్తుల రఘునాధాచార్య స్వామి వారి శతజయంతి నేపథ్యంలో ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. సౌరమానం ప్రకారం మేషమాసం మూలానక్షత్రం రోజున వారి శతజయంతి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుయ జీయర్ స్వామి తెలిపారు. గురువారం గోదాగోకులంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రఘునాధాచార్య స్వామి 21 సంవత్సరాల్లోనే సకల శాస్త్రాధ్యయనం చేసి తనతో ఏ విభాగంలోనైనా చర్చకు రావాలని దేశవ్యాప్తంగా పండితులందరికీ సవాల్ చేసారని గుర్తు చేశారు. ఆయన పరమ రామభక్తుడని ఆయన చెప్పారు. శ్రీభాష్య మహా గ్రంధాన్ని మూడు సార్లు మహా పండితులకే ఉపదేశించిన ఘనత రఘునాధాచార్య స్వామిదని ఆయన చెప్పారు. ఆయన శతజయంతి నేపథ్యంలో శ్రీరామమహా యజ్ఞం నిర్వహించామని, చివరి రోజైన శుక్రవారం ఉదయం నుండి హోమాలతో పాటు శ్రీమద్రామాయణంలోని వివిధ అంశాలపై పండితుల ప్రసంగాలుంటాయని, మధ్యాహ్నం పూర్ణాహుతి, సాయంత్రం 4.30 గంటల నుండి 5 గంటల వరకు ఆలయ ప్రదక్షిణ, అనంతరం 1008 మందితో శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం ఉంటాయని, ఆ తర్వాత 7 మంది జీయర్ స్వాముల ఆధ్యాత్మిక ప్రసంగాలు, ముప్పయి మంది ఉభయ వేదాంత పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారన్న అంచనాలున్నాయని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానుజ జీయర్ స్వామీజీ, ప్రయాగరాజ్ నుండి రాఘవ ప్రసన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామితో పాటు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రమణ్యం, పెరుమాళ్ల బాల సుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రమణ్యం, చిత్రాల వీరయ్య,వేముల పవన్‌కుమార్, డాక్టర్ నాగనారాయణరావు, టిటిడి ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, శ్రీ మద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I SYED. MUJAHID BASHA s/o SYED. JAMAL BASHA H.No:- 4-149-23, TEACHERS COLONY, DHONE-518222, NANDYAL Dist, A.P Hereby State that I have changed my wife NAME SYED. NASEEMA (Old Name) To SYED .NASEEMA BEGUM (New Name) and known as SYED. NASEEMA BEGUM for all purposes. For all Future purposes.

## ఘనంగా పోషణ పక్వాడా వక్షోత్సవాలు




**సంజామలమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన సంజామలలో ఎం.పిడిఒ కార్యాలయం నందు బి. ఉమామహేశ్వరమ్మ సిడిపిఒ అధ్యక్షతన పోషణ పక్వాడా వక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లక్ష్మీప్రియ, హోమ్ సైంటిస్టు కృషి విజ్ఞాన కేంద్రము యాగంటిపల్లె, హెల్త్ ఎడ్యూకేటర్ నారాయణరావు, ఈ.ఒఆర్డీ రాధికారెడ్డి మరియు గర్భవతులు, బాలింతలు , అంగన్‌వాడి కార్యకర్తలు , మండల సూపర్‌వైజర్స్ అయిన శాంతమ్మ పాల్గొనడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు కలిగిన న్యూట్రిషన్ సమతుల ఆహారము ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

# రేషన్ బియ్యం దందా..అరికట్టేదుందా..?

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా అక్రమ రేషన్‌బియ్యం వ్యాపారానికి అడ్డగా మారింది. నంద్యాల జిల్లావ్యాప్తంగా రేషన్ బియ్యం దందా ఎలాంటి అడ్డు లేకుండా మూడు పువ్వులు..ఆరు కాయలుగా కొనసాగుతోంది. జిల్లాలోని ప్రతి మండలంలో దర్జాగా అక్రమ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నట్లు సమాచారం. అక్రమ బియ్యం వ్యాపారస్థులకు, అధికారుల ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో దర్జాగా ఈ వ్యాపారం కొనసాగిస్తున్నారని, కొందరు అధికారులకు ప్రతినెలా మామూళ్లు ఇస్తూరేషన్ బియ్యం అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు బహిరంగంగానే కొందరు చర్చించుకుంటున్నారు.అయితే నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ నియోజకవర్గాలలో అక్రమ రేషన్ బియ్యం దందా ఎక్కువగా కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు మిల్లర్లు అక్రమ రేషన్ బియ్యం దందాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి మండలంలో అక్రమ బియ్యం దందా గురించి పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఉన్న చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ప్రతి నెల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ బియ్యాన్ని మన రాష్ట్రంలో తినడానికి ఇష్టం లేక ప్రజలు అమ్ముకోవడానికి అలవాటు పడ్డారు.ఈ రేషన్ బియ్యానికి పక్క రాష్ట్రాలలో మంచి డిమాండ్ ఉంది.అక్కడి ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడానికి ఇష్టపడుతున్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న అక్రమ వ్యాపారులు రోజుకు ఒక్కరుగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు.ముఖ్యంగా నెలలో మొదటి15 రోజుల పాటు బియ్యం సేకరిస్తున్నారు. తర్వాత15 రోజుల్లో బియ్యాన్ని గమ్యస్థానానికిచేర్చుతున్నారు. జిల్లాలో ప్రతి నెలా 1 నుంచి15వతేదీ వరకు ఇంటింటికి ఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంటారు. ఇదే సమయంలో దళారులు వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి బియ్యంకొనుగోలు చేస్తున్నారు. కిలోకు రూ.12-16 వరకు వెచ్చిస్తున్నారు. ఇదే బియ్యాన్ని రూ.25-28 వరకువిక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యాపారులు వినియోగదారుల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి పక్కదారి పట్టించేందుకు వ్యాపారస్తులు ఒక చిన్న



ఆత్మకూరు లో పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం వాహనం ( ఫైల్ ఫోటో )

సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పట్టణాలలోని వీధుల్లో వారిని తిప్పుతూ బియ్యం కొనుగోలు చేసి, అలా కొనుగోలు చేసిన బియ్యాన్ని రహస్య ప్రాంతాల్లో నిల్వ చేసుకుంటున్నారు. కిలోల చొప్పున సేకరించి క్వింటాళ్లుగా పోగుచేసిన బియ్యాన్ని మంచి ధరవచ్చిన తర్వాత విక్రయిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి కిలో రూ.15-18చొప్పున దళారులు రేషన్ బియ్యాన్ని సేకరించి మిల్లర్లకు రూ.28చొప్పున విక్రయిస్తున్నారు. కొందరు మిల్లర్లు వీటిని రీసైక్లింగ్ చేసి సీఎంఆర్‌కింద చూపడంగానీ కిలో రూ.50 చొప్పున విక్రయించడం చేస్తున్నారు. ఈ విధంగా కొనుగోలు చేసిన బియ్యాన్ని కొందరు మిల్లర్లుకొనుగోలు చేసి సీఎంఆర్ పంపిస్తున్నారు.మరికొందరు జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది కొనుగోలు చేసిన బియ్యాన్ని ఇతర మార్గాల్లో గమ్యస్థానానికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు పట్టణ శివారులోని గోడౌన్‌లను,ఇళ్లను అద్దెకు తీసుకుని అందులో బియ్యాన్ని డంప్ చేస్తున్నారు. మరీ ఇప్పుడు అక్రమ వ్యాపారులు అప్‌డేట్అయి..పోలీసుల దాడులు,కొందరు పోలీసులకు సమాచారాలు అందిస్తుండడంతో తమ స్థావరాలను పల్లెలకు మార్పు చేసుకొని పట్టణాలలో కొనుగోలు చేసిన బియ్యాన్ని ,పల్లెల్లో కొనుగోలు చేసిన బియ్యాన్ని అక్కడి నుండి దొంగ దారుల ద్వారా రవాణా చేస్తున్నారు. ప్రజలు సమాచారమిచ్చిపట్టిస్తున్నా.. కొందరు అధికారులు బాధ్యులపైకేసులు నమోదు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. అధికారుల నిఘా లేక పోవడం తో కళ్లుగప్పి బియ్యాన్ని రవాణాచేస్తున్నారు. ఇంత జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ,వదిలేస్తున్నారని అందుకే ఈ అక్రమ వ్యాపారులు చెలరేగిపోతున్నారని ఈ అక్రమ రేషన్ బియ్యం దందాకు అడ్డు కట్టలేవీ అంటూ పలువురి నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీనతతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.




పాణ్యం మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం (ఫైల్ ఫోటో )

**మచ్చుకు కొన్ని:** పోలీసుల తనిఖీల్లో నెల రోజుల వ్యవధిలోనే ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పాణ్యం, బండి ఆత్మకూరు మండలాలో సుమారు 1800 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. ఫిబ్రవరి 3 వ తేదీ ఆత్మకూరు పట్టణం లోని నంద్యాల టర్నింగ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను అధికారులు స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసు నమోదు చేశారు. మార్చి 4 వ తేదీ ఆళ్లగడ్డ పట్టణ శివారు లోని గోడౌన్ అక్రమంగా నిల్వ ఉంచిన 153 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను అధికారులు సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసారు. ఏప్రిల్ 6 వ తేదీ బండి ఆత్మకూరు మండలం కాకనూరు గ్రామంలో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను అధికారులు సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసారు. ఏప్రిల్ 16 వ తేదీ పాణ్యం మండలం గోరుకల్లు తాండా లో అక్రమంగా నిల్వ ఉంచిన 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం, తమ్మరాజు పల్లె లో అక్రమంగా నిల్వ ఉంచిన 1000 క్వింటాళ్ల రేషన్ బియ్యం అధికారులు సీజ్ చేసి, బాధ్యులపై కేసు నమోదు చేశారు.

**గతంలో ..ఇప్పుడు రేషన్ బియ్యం పంపిణీ..కొనుగోలు ఇలా..**

:గతంలో రేషన్ షాపుల ద్వారా ప్రజలకు రేషన్ పంపిణీ చేసేవారు. రేషన్ డీలర్లతో అక్రమ వ్యాపారులు సంబంధాలను పెట్టుకొని ప్రజలకు వారి నుండి పంపిణీ చేయగా మిగిలిన బియ్యాన్ని కొనుగోలు చేస్తూ..ప్రజల నుండి కొనుగోలు చేస్తుండేవారు. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చాక రేషన్ తూకాల్లో తేడాలు వస్తున్నాయని రేషన్ షాపులతో సంబంధం లేకుండా రేషన్ పంపిణీకి వాహనాలను ఏర్పాటు చేసి, వాహనానికి డ్రైవర్‌ను, పంపిణీకి ఒక ఎండియూను, ఓ సచివాలయ విఆర్‌ను నియమించారు.దీంతో అక్రమ వ్యాపారులు ఎండియూలు, విఆర్ ఓలను ..? మచ్చిక చేసుకొని రేషన్ పంపిణీ సమయంలోనే లబ్ధిదారుల ఇంటి వద్దనే బియ్యం కొనుగోలు చేస్తాం అంటూ పంపిణీకి ముందే లబ్ధిదారులకు కిలోకు రూ.12-16 డబ్బు అందజేసి అక్కడికక్కడే కొనుగోలు చేస్తున్నారు. దీంతో అక్రమ వ్యాపారులకు రేషన్ కొనుగోలుకు ఇబ్బందులు లేకుండా విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించడానికి ఆస్కారం లభించింది.దీనికి అలవాటు ఎండియూలు ఆటోలలో తూకాలు వేసే సమయంలో తమ సొంత రేకు డబ్బాలను పెట్టుకొని తూకాలు తక్కువ వేస్తూ..మిగిలిన బియ్యాన్ని అమ్ముకోవడానికి వారు అలవాటు పడ్డారు.దీంతో అక్రమార్కులు ప్రజల వద్ద నుండి ,ఎండియూల నుండి ,డీలర్ల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ..గతం కంటే ఇంకా ఎక్కువగా బియ్యం రవాణా చేస్తూ.. దర్జాగా అక్రమంగా సంపాదించుకుంటున్నారు.దీనికి పోలీసులు,రెవెన్యూ అధికారులు ,ప్రజా ప్రతినిధులు సహకరిస్తుండడంతో ఇలా రెచ్చిపోతున్నారన్న విమర్శలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. రాత్రైందా బయలుదేరుదాం.. పట్టుకుంటారా.. కేసులు పెడతారా..మాకు అలవాటే అంటూ నిర్లక్ష్య వైఖరిగా అక్రమ వ్యాపారులు కొనసాగుతూ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని నిత్యకీత్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం రేషన్ బియ్యం దందాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.మరీ దీని పై జిల్లా కలెక్టర్,జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలా స్పందిస్తారో..ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరీ..

సూర్య
www.suryaa.com
శుక్రవారం | 18 ఏప్రిల్ 2025



### వైభవంగా కాశీ జగద్గురుల అడ్డ
# పల్లకి మహోత్సవం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద గ్రామంలో గురవారం సాయంత్రం శ్రీకాశీ జ్ఞాన సింహాసనదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు శ్రీ మల్లికార్జున విశ్వారాధ్య శివచార్య జంగమవాడి కాశీ పీఠం (వారణాసి) అడ్డ పల్లకి మహోత్సవం అత్యంత వైభవంగా జరగింది.వీరశైవ లింగాయితీలు కలిసి కట్టుగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక కోటా వీధి నుండి మహిళల కుంభాలు,పెద్దలు,పిల్లల కళసలు ప్రదర్శన, బీరప్ప డోళ్ళు డప్పులు,వీర కాశయ్యల వేషాధారణ నందికొలు గ్రామ పురవీధుల గుండా తిరుగుతు శ్రీసిద్దేశ్వరస్వామి దేవాలయం వరకు అడ్డ పల్లకి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కలబుర్గి శరణబసవేశ్వర మహాపురాణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కాశీ జగద్గురులు భక్తులనుద్దేశించి ప్రసంగించారు.ఆశేష భక్తజనం వగ్రామం నుండి కాకుండ వివిధ గ్రామాల నుండి హజర్ కావడంతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి జంగమర హోసళ్లి,పాల్తూరు,రవడకుండ వివిధ పఠాలకు చెందిన శివచార్యులు,భక్తులు పాల్గోన్నారు.అడ్డ పల్లకి కార్యక్రమానికి ఎస్ఐ దిలీప్‌కుమార్,పోలీసులు బంధోబస్తును నిర్వహించారు.

# అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**– ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్లో ఆమోదంపై హర్షం వ్యక్తం – ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కె. ఈ శ్యామ్ కుమార్

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే కె. ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే,టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాల తిరుపాలు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పోరాటం మొదలై 30 సంవత్సరాలైందని, ఎస్సీ వర్గీకరణకు తనవంతు సహాకారం అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్లో వర్గీకరణపై ఆమోదం తెలిపారన్నారు. వర్గీకరణ చంద్రబాబు హయాంలోనే చేశారన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబాటుకు గురైందన్నారు. రాష్ట్రం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు రూ.కోట్లు వెచ్చించి రహదారులు మరమ్మత్తులు చేశారన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు పాలనలో రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రామానాయుడు, ఎస్సీసెల్ నాయకులు బోనాల కాశీ, హోసూరు అంజి, ఉచ్చీరప్ప, కడవల సుధాకర్, రాంపల్లి, తిరుపాలు, హోటల్ సుధా, శ్రీనివాసులు గౌడ్, జగ్గిలి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వసతుల కల్పన

**– వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్**



హజ్ కమిటీతో సమావేశమైన మంత్రి ఫరూక్




వ్యాక్సినేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**ఆంధ్ర ప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అందరికీ కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయమైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు 1630మంది యాత్రికులు వెళ్తున్నారనిపేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హ జ్‌కు బయలుదేరడం జరుగుతుందని అన్నారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు, సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్ర హజ్ యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మొదటి దఫాలో హజ్‌కు వెళ్లే ప్రయాణీకులకు వ్యాక్సినేషన్‌ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన బ్యాగ్‌లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏపీ ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధి కార్యక్రమంలో ఉర్దూ భాష ప్రాముఖ్యతపై రూపొందించిన వాల్‌పోస్టర్లను మంత్రి ఫరూక్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమి డైరెక్టర్ మహమ్మద్ గౌస్, నేషనల్ కళాశాలల ఏఓ రఫీ, హ ఫీజ్, ఇలియాస్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# గోశాల అభివృద్ధి చూడలేక భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం



మాట్లాడుతున్న పాలకవీటి విజయభాస్కర్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కూటమి పాలనలో టిటిడి గోశాల అభివృద్ధి చూడలేక వైసిపి నాయకుడు భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్ కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ టిటిడి గోశాలలో 100గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టిటిడి పవిత్రతను మళ్లీ దెబ్బ తీసేలా మాట్లాడడం శ్రీవారి భక్తులను అవమానించడమే అవుతుందన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను మంటగలిపారని శ్రీవారి భక్తులు వైకాపా ప్రభుత్వ పాలనను అసహించుకున్నారన్నారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని టిటిడిని అడ్డగోలుగా దోచుకుని శ్రీవారి సంపదను కొల్లగొట్టి రోజుకు వందలాది టికెట్లు అమ్ముకుని ఎర్రచందనం కూడా స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్‌రెడ్డి నేడు హిందూ ధర్మ, సనాతన ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలోని ఐదేళ్ల కాలంలో తితిదేని భ్రష్టుపట్టించి ఏటిఎంల వాడుకొని చివరికి భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డూ తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. టిటిడి గోవుల మరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం, మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచివి కాదని పాలకవీటి విజయబాస్కర్ అన్నారు.

# హంస కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసెట్ ( ఏపి హంస)ఎమ్మిగనూరు నియోజకవర్గ కార్యవర్గం గురువారం పట్టణంలోని సుశీలమ్మ దేవాలయంలోని కమ్యునిటి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఏపి హంస జాల్లా అద్యక్షులు రఘుబాబు, కార్యదర్శి సయ్యద్‌షఫీ, ఉపాద్యక్షులు సందీప్ త్యాగరాజు, ప్రదాన కార్యదర్శి నాగన్నల అధ్యక్షతన ఎమ్మిగనూరు కమిటిలో డి జగదీష్, అద్యక్షులగాను కార్యదర్శిగా రఫీక్ ఆలీ, కోశాధికారిగా సి. నాగన్న, అసోషియేషన్ అద్యక్షులగా రామకృష్ణయ్య, ఆర్గనైజింగ కార్యదర్శిగా రత్నయ్యశెట్టి, సమాయ కార్యదర్విగా వెంకటరామయ్య, రజనీ, ఉపాద్యక్షులగా అక్కన్న, ఆనందరాజు, మహి ళా కార్యదర్శిగా షిరాజు న్నీషా బేగం, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో న్నుకోబడిన వారు హంస నిబంధనలకు అనుగునంగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.



హంస కార్యవర్గానికి సన్మాన దృష్యం

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలపడంపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపినందుకు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిల చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి టిఈ.శేషఫణిగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు వలసల బాలుడు, శ్రీరాములు, జనసేన నాయకులు గడ్డం బ్రహ్మం, మిద్దెపల్లె గోవిందు, రవి, బీజేపి నాయకులు వడ్డె మహరాజ్, జిలేబి ధను, వెంకటాపురం పెద్దయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంలో జరిగిన పరిణామాలను గమనిస్తున్నాం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీం కోర్టులో జరిగిన పరిణామాలను వైసిపి తరపున స్వాగతిస్తున్నామని వైసిపి పిఎసి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. గురువారం నగరంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి ముందు నుంచి లేవనెత్తిన అభ్యంతరాలనే సుప్రీంలో సీజేఐ కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారని వివరించారు. చంద్రబాబునాయుడు స్వార్థ రాజకీయాల కోసం ముస్లిం, మైనార్టీలను అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు అండ్ కో ఎన్‌డిఏ నుంచి బయటకు వచ్చి ముస్లిం మైనార్టీల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.

# మెరిట్ ప్రకారంగానే ఉద్యోగాలు



డిఎంఅండ్‌హెచ్‌ఓ శాంతికళ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో భర్తీ చేయబోయే ఏవైనా ఉద్యోగ నియామకాలకు సంబంధించి భర్తీ ప్రక్రియ మెరిట్ ప్రకారమే జరుగుతుందని డిఎంఅండ్ హెచ్‌ఓ శాంతికళ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పారదర్శకంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎటువంటి అవకతవకలకు తావులేకుండ మెరిట్ ఆధారంగా భర్తీ చేయబడుతుందని ఆమె తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారుల మాటలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని ఆమె సూచించారు.

సూర్య www.suryaa.com



# వచ్చే విద్యాసంవత్సరానికి ప్రణాళిక సిద్ధం చేయండి

**-క్లస్టర్ దినోత్సవంలో ఎంఈఓ-2 ఆదాం బాష**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం క్లస్టర్ దినోత్సవం నిర్వహించారు. స్థానిక పాఠశాల హెచ్ఎం. శ్రీనివాసులు అధ్యక్షుడు కాగా అబ్జర్వర్ మూడుమల హెచ్ఎం. మాబునిసా స్కూల్ కాంప్లెక్స్ నిర్వహించగా అందులో కొండా పురం, పల్దొడ్డి, మూడుమల, ఈర్లదిన్నే, కొత్తకోట పాఠశాలల టీచర్స్ పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ-2 ఆదాంబాష మాట్లాడుతు వచ్చే విద్యాసం వత్సరంలో విద్యా బోధన అందించే విష యంలో పుల్లలకు అర్ధమైయేవిధంగా స్నేహ భావంతో బాధ్యత యుతంగా తీర్చి దిద్దాల




ని, ప్రతి పాఠశాలలో ఉతీర్ణత శాతం పెం చాలని ఆవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకువాలని సూచించారు. అనంతరం టీచర్స్ మధ్య మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి అలరించారు.

# పెరిగిన చెన్నకేశవ స్వామి ఆలయ కౌలు ఆదాయం

**పాత బకాయిదారులగురించి ఉసేత్తనిఆలయ ఈవో**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని చెన్న కేశవ స్వామి, రామేశ్వర స్వామి ఆలయ భూములకు గురువారం వేలంపాట నిర్వహించారు.ఈ ఆలయ భూములను మండల టిడిపి కన్వీనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ డి వెంకటరమణ ఆధ్వర్యంలోనిర్వహించారు చెన్నకేశవ స్వామి దేవ స్థానం భూములు మరియు రామేశ్వర స్వామి ఆలయ భూములు దాదాపుగా171 ఎకరాల భూములకు కౌలు వేలం నిర్వహించారు రెండూ దేవాలయాల భూములు వేలం పాటల నిర్వహించగా 14,34000 రూపాయలు అధాయం వచ్చాయి.గత ఏడాది కంటే 2,13000 రూపాయల ఆదాయం పెరిగినట్లు ఆలయఈవో ఏడి వెంకటరమణ తెలిపారు. ఈ ఏడాది రైతులు అక్కడికి కక్కడే కౌలు డబ్బులు చెల్లించారు. ఈ వేలంపాట రైతులకు రెండు సంవత్సరా లుగా కొనసాగుతుందని 2025- 26వ సంవత్సరానికి వచ్చే ఏడా ది ఏప్రిల్ మొదటి వారంలోనే కౌలు చెల్లించాలని కౌలుదారులకు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాతా రామచంద్ర రెడ్డి ,కాతా రాజశేఖర్ రెడ్డి తువ్వా రామ నాగేశ్వర్ రెడ్డి కాతా హరి సర్వోత్తమ్ రెడ్డి, యరభం ప్రమోద్ రెడ్డి యరభం కమలాకర్ రెడ్డి,దేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కుంచే పుల్లారెడ్డి, చెంచు రామ్మోహన్ చిన్న భద్రారెడ్డి తదితరరైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అంజన్న భూమి పై అప్పుల భారం..!!

(మొదటి పేజి తరువాయి)

విషయాన్ని గ్రామానికి చేందిన మాజీ ప్రతినిధులు దేవాదాయ శాఖ అధికారులకు విన్నవించినా ప్రయోజనం శూన్యంగా కనిపిస్తుందని మదనపడుతున్నారు.ఇందులో జిల్లా కలెక్టర్ స్తాయి అధికారులు కలుగజేసుకుని దేవుని మాన్యం కాపాడాలని కోరుతున్నారు.

ఇదంతా నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో వెలసిన అంజినేయస్వామి భూ సమస్య .. ఇంత సమస్యను త్రునంగా దేవాదాయ అధికారులు పక్కకు ఎందుకు నెట్టేస్తున్నారు.. దేవాదాయ భూములు అన్యాక్రాంతం అవుతున్నా ఆశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదు.. ఎండోమెంట్ యాక్టు 122 ఏ। సి ను ఎందుకు అనుసరించడం లేదన్నది దేవాదాయశాఖ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి నదికైరవాడి శ్రీ అంజినేయ స్వామి అలయ భూమి సర్వేనెంబర్ 4 నందు దాదాపు 24 ఎకరములు భూమిపై అనుభవదారులు నలుగురు ఉన్నారు.. ఒక్కోక్కరు సమానంగా 6 ఎకరాలమేర రెవిన్యూ రికార్డుల్లో అనుభవం కింద నివేదికలు ర్ధూపొందించుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా అంజన్న పూజలకు నయాపైసా కూడా అందించకుండా విలువగల భూమిని వారు అప్పనంగా బుజిస్తున్నారు. కూలు కట్టినా ఏడాదికి 5 లక్షల రూపాయల మేర ఆదాయం సమకూరుతుంది.. అలాంటి భూమిని వారు ఒక్కోక్కరు వివిద బ్యాంకుల్లో దేవుని భూమిని తనఖాపెట్టి లక్షల రుపాయలు రుణాలు పొందినా పట్టించుకోవడంలేదనే ఆవేదన గ్రామస్తుల్లో ఉంది.. ఇదిలా ఉండగా దేవాదాయ శాఖ అధికారి దినేస్‌ను మండలం నుండి మార్చేయ్యాలనా ఆశాఖ అధికారులు గ్రామస్తులకు పై అధికారుల దగ్గర మొరపెట్టుకోవాలని సలహాలు ఇచ్చినట్లు తెలుస్తుంది.

**దేవాదాయ అదికారుల తీరుపై అనుమానాలు :** నందవరం మండలం దేవాదాయశాఖ అధికారిగా ఉన్న దినేష్ నదికైరవాడి గ్రామంలో వెలసిని శ్రీ ఆంజనేయస్వామి భూమి 24 ఎకరాలు ఆనలుగురి చేతుల నుండి విముక్తి కలిగించడంలో చేపడుతున్న దోరణి పలు అనుమానాలకు తావిస్తుంది.. రెవిన్యూ అధికారులు ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూ సర్వేకు ఆయన అందుబాటులోకి రాకుండా ఉంటున్న నేపద్యంలో దేవుని భూమి అన్యాక్రాంతంగా పరులపాలు అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేందుతున్నారు. ఎల్‌పి నెంబర్లు కూడా అనుభవదారుల పేరుపై కేటాయిస్తే ఉకంగా దేవుని భూమి రోణ కరువైపోతుందని మదన పడుతున్నారు. ఏళ్ల తరబడిగా గుత్తాదిపత్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా ఎందుకున్నారనే పశ్నలు తలెత్తుతున్నాయి.

**ఎలాంటి నివేదికలు ఇవ్వలేదు.. తహశీల్దార్ :** నదికైరవాడి శ్రీ అంజినేయస్వామి ఆలయ భూయులుపై దేవాదాయశాక అధికారుల నుండి సహకారం కోరినప్పటికి వారి నుండు ఎలాంటి నివేదికలు కానీ , సహకారం కాని అందిరాలేదని తాశీల్ధారు శ్రీనివాసులు పేర్కోన్నారు . మేజర్‌న్యూస్ వివరణ కోరగా పై విదంగా తయన స్పందించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వాముల శ్రీ మఠం భూముల వివరాలు మాత్రమే అందించారని తెలిపారు. మరో కొద్ది రోజుల్లో ఎల్‌పి నెంబర్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

**అందుబాటులోకి రాని దేవాదాయశాఖ అధికారి :** నందవరం మండలం నదికైరవాడి శ్రీ అంజినేయస్వామి భూ సమస్యపై దేవాదాయశాఖ మండల అధికారి దినేష్‌ను వివరణ కోరేందుకు మేజర్‌న్యూస్ ప్రయత్నిస్తుండగా చరవాణిలోకూడా అందుబాటులోకి రావడంలేదు..

## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీలో మెరిసిన విద్యార్థినీలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ సుందర కవిత, లెక్చరర్ ల కృషి ఫలితంగా కళాశాల విద్యార్థినులు మంచి మార్కులు సాధిం చారు. అందులో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంఈసి గ్రూపులో నాగమణి 856 మార్కులు సాధించగా, కళ్యాణి 778 మార్కులు, ప్రవల్లిక 735 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో హరిత 394 మార్కులు, చాంద్ బి 373 మార్కులు, సల్మా 366 మార్కులు సాధించారు. గత మూడు సంవత్సరాలుగా కేజీబీవీ విద్యార్థినిలు మంచి మార్కులు సాధిస్తు న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుందర కవిత మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థినిలు 83 శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగిందన్నారు. విద్యార్థినిలు ఎప్పటికప్పుడు చదువులో రాణించేలా తమ అధ్యాపక బృందం ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.

## మూడురోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బందికి ఈ అంశంపై స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ శాఖల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ఎంపీడీ వో వెంకటేశ్వరరావు, ఎస్ఐ బీటీ వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి నాగశైలజ, తదితరులు పాల్గొన్నారు.



# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**-కుష్టు వ్యాధితో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది..**




ఆత్మహత్య చేసుకున్న బోయ వెంకటేష్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధితో బాధపడుతూ, షుగర్ వ్యాధి, దీనికి తోడు కాళ్ల నొప్పులతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది గంజహల్లి గ్రామానికి చెందిన బోయ కండ్ల వెంకటేష్(70) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు, మృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు గంజ హల్లి గ్రామానికి చెందిన బోయ కండ్ల వెంకటేష్కు భార్య లక్ష్మి, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యవసా యం చేసుకుంటు జీవనం సాగించేవారు. అయితే బోయ కండ్ల వెంకటేష్కు గత ఆరేళ్ల క్రితం కుష్టు వ్యాధి సోకింది. పలు చోట్ల వైద్య చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు. దీనికి తోడు సుగర్ వ్యాధి రావడం కాళ్ల నొప్పులు తీవ్రం కావడం రెండు కాళ్ల బొటికెన వేళ్లకు గాయాలై చీము కాడంతో బాధ రోజురోజుకు తీవ్రమైంది. దీంతో మద్యంకు బానిసయ్యాడు. వ్యాదులు నయం కావు ఇక అని జీవితం పై విరక్తి చెంది 15వ తేదిన రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు తాగాడు. రాత్రి వాంతులు చేసుకుంటుండగా కుటుంబసభ్యులు గమనిం చి 16 వ తేది తెల్లవారుజామున ఎమ్మిగనూరు ప్రభ త్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.




చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐడికే శాస్త్రి సర్వేపల్లి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యను అభివృద్ధి చేయడంలో సర్వేపల్లి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# కంబాలపాడు కొండను పరిశీలించిన పత్తికొండ ఆర్డీఓ



**కృష్ణగిరి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామానికి సమీపంలోని సర్వే నెంబరే లేని దాదాపు 1500 ఎకరాల విస్తీర్ణం కలిగిన కొండను పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ గురువారం పరిశీలించారు. అంతకు ముందుగా ఎరకల చెరువు గ్రామంలోని ఇటీవల జరిగిన రీ సర్వేలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని పలు సూచనలు తెలిపారు.

# 1/19 సర్క్యూలర్‌ను అమలు చేయాలి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా యాజమాన్యం అమలు చేస్తున్న చట్టాలను కార్మికులంతా ప్రతి ఘటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆళ్లగడ్డ డిపో సెక్రటరీ రాజ శేఖర్ అన్నారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం ఎన్ఎంయు కార్మిక సంఘ




నాయకులు విధులు బహిష్కరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్మికుల ప్రయోజనాలు కాపాడే విధంగా రూపొందిం చిన 1/19 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని రాజశేఖర్ సూచించారు. ఎన్ఎంయు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు దేవిశెట్టి ప్రకాష్ ఒక్కరోజు దీక్ష



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారానికై.. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత దేవిశెట్టి ప్రకాష్ ఆదోని పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేయనున్నట్లు గురువారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఆదోనిలో ఆగిపోయిన మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టాలని, పాత బస్టాండ్ స్థలంలో నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని, అదేవిధంగా సివిల్ సప్లయ్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను, ల్యాండ్ మాఫియా భూ కబ్జాలను అరికట్టాలని, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఆదోని ప్రాంతంలో వలసలను నివారించడంతో పాటు ఆదోని యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దేవిశెట్టి ప్రకాష్ దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఏప్రిల్ 19 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల కు నెరవాటి ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్లో జిల్లా స్థాయి 7 , 9 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు జి.రవికృష్ణ,కార్యదర్శి జి.రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 9010451585 సంప్రదించాలని కోరారు.

## వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖకు ఉద్యోగభద్రత కల్పించాలి



గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న ఎంఎల్‌హెచ్పీలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు హరి కృష్ణ, జ్యోష్న కోరారు. గురు వారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఎంఎల్‌హెచ్పీలు మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం పుర వీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎన్హెచ్ఎం త సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలన్నారు. అలాగే పని ఆధారిత ప్రోత్సాహలను క్రమబద్ధీకరించి ఈపీఎఫ్ పునరుద్ధరించాలని క్లినిక్ అద్దెబకాయిలను వెంటనే క్రమబద్ధీకరించి నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని కోరారు. ఎన్ఆర్ఎస్ నుంచి సీహెచ్చిలను మినహాయింపు ఇవ్వాలని అలాగే హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్, ట్రాన్సఫర్, ఎక్స్ గ్రేషియా పితృత్వసెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రేష్మ, రాజేశ్వరి, సుకీ,సుశీల,తులసి పాల్గొన్నారు.

## వాట్సప్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోండి


గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సప్ మనమిత్ర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్ పిలుపు నిచ్చారు.చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో మనమిత్ర గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనమిత్ర ద్వారా వాట్సప్‌లో సుమారు 250 వివిద రకాల సేవలు ఈ నెల 15 నుంచి అందుబాటులోకి వచ్చాయన్నారు.కుల,ఆదాయ,రెవెన్యూ తదితర సేవలను వాట్సప్ నెంబర్ 9552300009ను డౌన్‌లోడు చేసుకొని మెసేజ్ పంపి పొందవచ్చన్నారు.మనమిత్ర వాట్సప్ ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగకుండా త్వరితగతిన పొందవచ్చన్నారు.సచివాలయాల సిబ్బంది ఆయా సచివాలయాల పరధిలోని ఇంటింటికి వెళ్ళి మనమిత్రపై అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ కొండారెడ్డి,పంచాయతి కార్యదర్శులు వెంకటేశ్వర్లు,సబియా, ఆదినారాయణ,నాగార్జున,సుజాత,మనోజ్,ఎంపీటీ రాజకుమార్,డిపి మధు,పంచాయతి సిబ్బంది షేక్షా తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు పంటకు నిప్పు పెట్టిన దుండగులు


కాలిన పంటతో రైతు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఆకుమళ్ల రాజన్నకు చెందిన 5 ఎకరాల పొగాకు పంటకు బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. రాజన్న 5 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసేవారు. అతను పండించిన పంటకు నిప్పు పెట్టడంతో దాదాపుగా 2లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. రాత్రి సమయంలో పంటకు నిప్పు పెట్టడంతో ఎంత ఆర్పడానికి ప్రయత్నించిన మంటలు ఎగిసిపడంతో ఏమి చేయని నిస్సహాయస్థితిలో ఉండిపోయామని తెలిపారు. తమకు ఎటువంటి కక్షలు గొడవలు లేవని తమ పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం తమ కడుపుకొట్టడమేనని రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాచర్ల ఎస్సైగా రమేష్‌బాబు బాధ్యతలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

మండల పరిధిలోని రాచర్ల పోలీసుస్టేషన్ ఎస్సైగా రమేష్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కర్నూలు వన్‌టౌన్ నుండి రాచర్ల ఎస్సైగా బదిలీపై వచ్చారు. గతంలో రాచర్ల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావు అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్ళారు.

# ఓబులంపల్లె అభివృద్ధికి సహకరించండి

**ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన గౌరు రామకృష్ణారెడ్డి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి జరిగేందుకు సహాయ సహకారాలు అందించాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆళ్లగడ్డ నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు, ప్రవాస భార తీయులు గౌరు రామకృష్ణారెడ్డి గురువారం కర్నూలులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గౌరు రామకృష్ణారెడ్డి తమ గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి కోసం ఎంపీ నిధులను మంజూరు చేయాలని ఎంపీ శబరిని కోరారు. గౌరు విజ్ఞప్తి పట్ల ఎంపీ డా.బైరెడ్డి శబరి కూడా సానుకూలం గా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌరు రామిరెడ్డి, ఓబులంపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం


పాత్రికేయుల సమావేశంలో దళిత సంఘం నాయకులు

**బనగానపల్లె,మేజర్,న్యూస్ః** దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని చంద్రబాబునాయుడు రుజువు చేరని దళిత సంఘం నాయకులు తెలిపారు. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దళితనాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ అమోదం తెలపడం హర్షనీయమన్నారు. గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా అనే నివేదిక దానిపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ చర్చించింది. దీని ప్రకారం 200పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించింది. త్వరలో విడుదల చేయనున్న డి.ఎస్.సి నోటిఫికేషన్‌తోనే విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొనింది. మాల మాదిగ సహా 59 కులాలు ఉప కులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూలు కులాలుగా గుర్తించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1కోటి38లక్షల78వేల76మంది వీరిలో మాదిగలు 67లక్షల2వేల609 కాగా మాలలు 2లక్షల32వేల365మంది ఎక్కువ అని వారు తెలిపారు. షెడ్యూలు కులాలను అన సమానత కులాల పరంగా కాకుండా ప్రాంతాల పరంగా ఉండాలని మాలమహానాడు డిమాండ్ చేసింది. మందా విజయ్ కుమార్, తెలుగు అధికార ప్రతినిధి బనగానపల్లె నియో జకవర్గం , ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి జయరాము దు, ఎం.ఆర్.పి.ఎస్‌నంద్యాల అధ్యక్షులు శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి


వార్డుల్లో పర్యటిస్తున్న యువనాయకులు, అధికారులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మేజర్ గ్రామ పంచాయితీలోని 6వ వార్డు, 15వ వార్డులను పంచాయితీ కార్యదర్శి లక్ష్మినాథ్‌తో కలిసి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొమ్మ రమాకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బొమ్మన రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజి కాల్వలు, సిసి రోడ్లు, త్రాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మరీ ముఖ్యంగా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటిని మూడు రోజులకోసారి సరఫరా జరిగేలా చూడాలని పంచాయితీ కార్యదర్శికి విన్నవించారు.

# రెవెన్యూ అంశాలపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించండి

**(మొదటి పేజ తరువాయి)**

ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూసేకరణ, తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి.?వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారని, ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేయడం తగదని హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఇందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి భూముల విస్తీర్ణం, సంబంధిత భూములు ఏ సర్వే నంబర్‌లో ఉందో తెలుసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. గుజరాత్ రాష్ట్రంలో ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఉన్న కూడా వారు గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల ఎక్కువ శాతం పరిశ్రమల ఏర్పాటు చేసుకోగలిగారని, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ భూములపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. భూ సమస్యలు ఏంటి, వాటి పరిష్కారం సూచిస్తూ 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నం 30 ప్రకారం 150చదరపు అడుగుల వరకు ఆక్రమణలకు గురైన భూములు నియమ నిబంధనల మేరకు ఉచితంగా క్రమబద్ధీకరణ కొరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు భూములను 22(ఏ) కింద మార్పులు చేస్తే సంబంధిత తహసీల్దార్లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. వెబ్ ల్యాండ్‌లో ఒకరి పేరుకు బదులు ఇంకొకరి పేరు మీద మార్పులు, చేర్పులు చేస్తే కూడా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ల్యాండ్ అలినేషన్, ప్రైవేటు భూమిని22(ఏ)లో చేర్చడం, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్మెంట్ భూములు, ఆర్‌వోఆర్ -వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీవో అరుణ జ్యోతి, డోన్ ఆర్డీవో నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై విద్యార్థినీలు అవగాహన పెంచుకోవాలి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లలు, విద్యార్థినీల రక్షణ కొరకు శక్తి యాప్‌ను తీసుకురావడం జరిగిందని, శక్తి యాప్‌పై ప్రతి విద్యార్థినీ తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని కానిస్టేబుల్ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం శక్తి యాప్ గురించి వివరించేందుకు గురువారం మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మురళి, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం | 18 ఏప్రిల్ 2025

# పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి

**– పోషణ్ పక్వాడా ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం**



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్కడే విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ఎంఈఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఆర్డీవోలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, ఆత్మకూరు ఆర్డీవో అరుణజ్యోతి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ లోపు బడి ఈడు పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంలో జిఓ ఎంఎస్ 117 ప్రకారం పాఠశాల సర్దుబాటు చేసిన తరుణంలో కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో చేరడం జరిగిందన్నారు. 1వ తరగతిలో చేరాలనుకున్న అంగన్‌వాడీ పిల్లలను గుర్తించి చేర్చేలా స్పెషల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగతా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పోషణ్ పక్వాడా ద్వారా పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనత, ఎదుగుదల లోపం, అనీమియా ఉండకుండా సంపూర్ణఆరోగ్యంగా పిల్లలు ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# పోలీసులు పచ్చచొక్కాలు ధరించి విధులు నిర్వహించండి

- టిడిపి నాయకులకు కొమ్ము కాస్తున్న 4వ పట్టణ సిఐ
- దిగజారుడు ఉద్యోగాలు చేస్తున్న పోలీసులు
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పోలీసులు కాకీ చొక్కా తీసేసి పచ్చచొక్కాలు ధరించి విధులు నిర్వహిస్తే బాగుంటుందని, పోలీసులు దిగజారుడు ఉద్యోగాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పోలీసులపై మండిపడ్డారు. గురువారం ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు తప్పు చేసిన వారిపై యాక్షన్ తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అలాకాకుండ 34వ వార్డులో టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకులు దాడి చేశారని కేసు నమోదు చేయడం జరిగిందని ఈ ఘటనపై పోలీసులు పూర్వోత్తరాలు పరిశీలిస్తే బాగుంటుందని తెలిపారు. టిడిపి కార్యాలయ దాటి ఘటనలో పోలీసులు 324సెక్షన్‌ను పెడితే టిడిపి నాయకులు వెళ్లి 307 సెక్షన్‌గా మార్చడం ఏమిటని ప్రశ్నించారు. కార్పొరేటర్ మిద్దె చిట్టెమ్మ వార్డులోని టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి వైసిపి నాయకులపై కేసు పెడితే 4వ పట్టణ సిఐ వెంటనే కేసు కట్టాడని కానీ వైసిపి నాయకులు స్వామి రెడ్డి కౌంటర్ కేసు పెట్టమని సిఐని అడిగితే పెట్టకపోవడం దారుణమన్నారు. 4వ పట్టణ సిఐ టిడిపి నాయకులకు కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు పనినిమిత్తం రెవెన్యూ కార్యాలయాలకు వెళితే అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని అది గుర్తు పెట్టుకుని ఉద్యోగాలు చేయాలని పోలీసులను హెచ్చరించారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి తనపై అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. జగన్నాథ గట్టుపై ఉన్న స్థలాన్ని కబ్జా చేశానని చెప్పడం సరైంది కాదని చేతనైతే ఆధారాలతో చూపించాలని హితవు పలికారు. ఎంపి బైరెడ్డి శబరి పాణ్యం మండలంలో రేషన్ బియ్యం ఏ విధంగా పట్టుకున్నారో అదేవిధంగా నియోజకవర్గంలో వైన్ షాపులను బార్‌లు మార్చుకుని అమ్ముకుంటున్నారని, గ్రామాల్లో బెల్టుషాపులు నడుపుతుంటే ఇవేమీ మీకు కనపడవా అని అన్నారు. మీకు చేతనైతే ఎక్సైజ్ అధికారులను తీసుకెళ్లి దాడులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంతరెడ్డి, మిద్దె చిట్టెమ్మ, సానాశ్రీనివాసులు, ఎరుకల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు శివశంకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, పెద్దన్న, సత్యం రెడ్డి, సాపూరి వీరయ్య, హనుమంతరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలతో క్రీస్తు ముఖావళిని రూపొందించిన చిత్రకారుడు విజయ్



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ సిలువ బలియాగం సందర్భంగా చెప్పిన ఏడు వాక్యాలతో ఏసుక్రీస్తు ముఖావళిని రూపొందించాడు. అందులో భాగంగా తండ్రి మీరేమి చేయుచున్నారు గురువు కనుక వీరిని క్షమింపును నీవు నాతో కూడా పరదైసులో ఉందువు అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో తల్లి, నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి తర్వాత వాక్యాల అక్షరాలతో యేసు క్రీస్తు బలిదానము ముఖావళిని రూపొందించారు. బలిదాన సందర్భంగా శుభ శుక్రవారరాన్ని పురస్కరించుకొని ఏసు పలికిన అక్షరాలతో యేసుక్రీస్తు ముఖావళిను రూపొందించి ఏసుక్రీస్తు పట్ల తనకున్న భక్తి భావాన్ని చాటుకున్నాడు.

# కళాకారులను ప్రోత్సహిస్తా

**– రాజ్యసభా మాజీ సభ్యులు టీజీ.వెంకటేష్**



అవార్డు గ్రహీతలను సత్కరించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కళాకారులను ప్రోత్సహిస్తానని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మొన్న విజయవాడలో కందుకూరి విశిష్ట పురస్కారం అందుకున్న ఐదుమంది కళాకారులను గురువారం టీజీ వెంకటేష్ తన కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉగాది పురస్కారాలు కందుకూరి పురస్కారాలు టీజీవి కళాక్షేత్రానికి లభించడం సంతోషమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు కందుకూరి విశిష్ట పురస్కారాలు టీజీవి కళాక్షేత్రానికి రావడం విశేషం అన్నారు. అవార్డులు సాధించడానికి తగిన ప్రోత్సాహం కళాక్షేత్రం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కార్యదర్శి మహమ్మద్ మియ, కెవి రమణ, పి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలు గాండ్ల లక్ష్మన్న, జీవి శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రమ పాండురంగయ్య, ఎమ్మార్ రాధిక, వనారస మంజులను ఆయన అభినందించి చంద్రబాబు జన్మదిన వేడుకలలో వారికి విశేష సత్కారం చేస్తామన్నారు.

# ఎస్‌ఈ యాక్షన్ ప్లాన్ కింద రూ.4.15కోట్లు మంజూరు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** షెడ్యూల్ కులాల యాక్షన్ ప్లాన్ 2025–26 కింద కర్నూలు మండలంలోని షెడ్యూల్ కులాల వారి సంక్షేమం కొరకు వివిధ పథకాల కింద రూ.4కోట్ల15లక్షలతో 105యూనిట్స్ కేటాయించబడినవని ఎంపిడిఓ కె రఘునాథ్ తెలిపారు. కావున కర్నూలు మండలంలోని షెడ్యూల్ కులాల వారు మే 10లోగా ఆన్‌లైన్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# హజ్ కమిటీ సభ్యుడిగా సూరి మన్సూర్ అలీ ఖాన్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హజ్ కమిటీలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి మన్సూర్ అలీ ఖాన్‌కు చోటు దక్కింది. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన్ను సామాజిక కార్యకర్తల విభాగం కింద హజ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. హజ్ కమిటీ సభ్యుడిగా తనను నియమించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, సేవా కార్యక్రమాలు చేయాలని ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటానని ఆయన చెప్పారు.

# సోమ్మొకొడిది..సోకోకడిది..?

- పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి..
- డీలర్లు,ఎండియుల అక్రమాలపై తహశీల్దారుకు ఫిర్యాదు



డీలర్లుపై తాహశీల్దారుకు ఫిర్యాదు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** నిరుపేదలకు పట్టెడన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌకడీపోలద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తోంది. అయితే ఇందుకు విరుద్ధంగా కొంతమంది డీలర్లు. ఎండియులు కార్డు వినియోగదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయకుండా బ్లాక్ మార్కెట్ కుతరలిస్తూ సోమ్మొకొడది.. సోకోకడిది అన్నవిధంగా ఉందని అఖిల భారత విద్యార్థి యువజన సమాఖ్య సంఘం సభ్యులు ఎండి షఫీ గౌస్ భాషా గురువారం పెద్దకడుబూరు మండల తాహశీల్దారు గీతాప్రియదర్శిని ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అలాగే పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో కొంతమంది డీలర్లు. ఎండియులు కలసి రెషన్ బియ్యం కార్డుదారు లకు సక్రమంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేయకు బ్లాక్ మార్కెట్కుకు తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అలాగే తమగ్రామం లో రెగ్యులర్ గా డీలర్లు ను నియమించాలని. అక్రమాల కు పాల్పడిన డీలర్లు. ఎండియులు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తాహశీల్దారు కార్యాలయం ముందు కార్డు దారుల తో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఆ వ్యక్తిది ఆత్మహత్యే

**– తమ్మడపల్లె వాసిగా గుర్తింపు – అనారోగ్యమే ఆత్మహత్యకు కారణం**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది గ్రామ పరిధిలోని ఎన్‌టీఆర్ విగ్రహం ఎదురుగా ఓ వ్యక్తి కాలిన గాయాలతో మృతి చెందడం సంచలం లేపిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఆ వ్యక్తిది హత్య కాదని, ఆత్మహత్యేనని, అతని ఆత్మహత్యకు అనారోగ్యమే కారణంగా కుటుంబీకులు గుర్తించారని మహానంది ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. గత నాలుగు రోజులుగా మిస్టరీగా మారిన ఆ వ్యక్తి మరణం పలు అనుమానాలకు తావివ్వడంతో అన్ని కోణాలలో విచారణ చేపట్టామని అన్నారు. సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి విచారణ చేయగా మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన సుంకరి పుల్లయ్య (75)గా నిర్ధారణ అయిందని తెలిపారు. కుటుంబీకులకు ఆనవాళ్లు తెలపడంతో చనిపోయిన వ్యక్తి తమ తండ్రేనని ఆయన కుమారులు పేర్కొన్నారు. ఇటీవల కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని కుటుంబీకులు పేర్కొన్నారని అన్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే పూర్తిస్థాయి విషయాలు తెలిసిపోతుందని అన్నారు. మిస్టరీ వీడటంతో కొంత ఉపసమనం లభించినా ఆత్మహత్యకు గలకారణాలు తెలియాల్సి ఉంది.



కాలిన గాయాలతో సుంకరి పుల్లయ్య



సుంకరి పుల్లయ్య (ఫైల్‌ఫోటో)